జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :321 | పేజీలు 8 | వెల : 5 | శనివారం 09 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజీ |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## పాడేరులో పెద్ద ఎత్తున గిరిజన సంక్షేమ కార్యక్రమాలు

## హాజరవుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

## గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## రూ.7557 కోట్లు షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద ఖర్చు



# నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

అమరావతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు- చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు- ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ- కోసం రూ. 2404 కోట్లు- ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీ-డీఏ చింతూరులో కమ్యూనిటీ- హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీ-డీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ- ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

## ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు జడ్జిలకు పదోన్నతి



అమరావతి: ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు న్యాయ మూర్తులకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు పూర్తి స్థాయి జడ్జిలుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. ఏపీ సహా 6 రాష్ట్రాల్లోని 16 మంది హైకోర్టు జడ్జిలకు పదోన్నతి కల్పించాల్సిందిగా సుప్రీం కోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసింది. అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తాజాగా కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

## పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

## ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించట్లు ప్రకటన



2వ

# ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ

ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది.

## అవన్నీ చిల్లర విమర్శలు.. పట్టించుకోను: మంత్రి నారాయణ



నెల్లూరు:వీఆర్‌సీ హైస్కూల్‌పై వైకాపా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి మంత్రి నారాయణ ఘాటుగా స్పందించారు. వైకాపావి అర్థం లేని ఆరోపణలంటూ మండిపడ్డారు. తనపై మాట్లాడేందుకు ఏమీ లేకపోవడంతో వీఆర్‌సీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చదివిన పాఠశాలను అభివృద్ధి చేస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారని వైకాపా నేతలను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. పేద పిల్లలకు అన్ని సదుపాయాలతో ఉచితంగా విద్యను అందించడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే నారాయణ విద్యాసంస్థలకు చెందిన మెటీరియల్ సైతం ఇచ్చామని వ్యాఖ్యానించారు. వీఆర్‌సీ హై స్కూల్‌ను చూసిన తర్వాత మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలోనూ ఓ పాఠశాలను ఆధునీకరిస్తున్నారని గుర్తు చేశారు.

## పులివెందులలో ఓడిపోతామనే భయంతోనే వైకాపా డైవర్షన్ పాలిటిక్స్



అమరావతి: వైకాపా నాయకుల దౌర్జన్యాలు, బెదిరింపులు, ఘర్షణలు చూసి తన తండ్రి వైఎస్ వివేకా జయంతికి పులివెందులకు రావాలంటేనే సునీత భయపడుతోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. వరసగా మూడ్రోజులపాటు జరుగుతున్న దాడులన్నీ వైకాపా వారే చేసుకొని

ఆ నెపాన్ని తెదేపాపై వేసి ఉంటారని సునీత ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. దీన్ని బట్టే పులివెందులలో వైకాపా నేతల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.



2వ

## ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల



2వ

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం



2వ

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం

తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం

వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి

బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ ఫుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం




బెంగళూరు:ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది.

తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం




హనుమకొండ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది.

# ట్రంప్ సుంకాల వడ్డింపు వేళ



న్యూఢిల్లీ: ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు- ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది.

భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.



# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

హైదరాబాద్:ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు.



అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు.

కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు.


ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ.వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు.

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

## బిసి బిల్లుపై ఇరుపార్టీలకు కాంగ్రెస్ సవాల్

## తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి

హైదరాబాద్: పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది.ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్ఎస్ పట్టుబడుతోంది. మూడునెలల సమయం ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి.అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు.




బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గతంలో కెటిఆర్, హరీష్ రావుల ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని కెటిఆర్ చెబుతున్నారు. తెలంగాణ ఉన్నంతవరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందని కూడా ఎదురుదాడి చేస్తున్నారు. విలీనం లేదా పొత్తు కుదిరితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ..ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని, పొత్తులకు కూడా దూమని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# మేం ప్రూవ్ చేశాం దొంగ ఓట్లతోనే బీజేపీ గెలిచింది? రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్




ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. ఓటర్ జాబితా అవకతవకలతోనే 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని, ఈ విషయాన్ని మేం ప్రూవ్ చేశామని సంచలన ఆరోపణలు చేశారు. ఈసీ బీజేపీతో కుమ్మక్కైందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఓడించేందుకు బీజేపీ, ఈసీ అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఈసీ, బీజేపీ అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టామన్నారు. ఓట్ చోరీకి నిరసనగా కర్నాటక రాజధాని బెంగుళూరులో శుక్రవారం ఓట్ థెఫ్ట్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఓటర్ జాబితాలోని అవకతవకలను, అక్రమాలను మేం లేవనెత్తుతుంటే.. తప్పులు బయట పడొద్దని ఎన్నికల సంఘం తమ అధికారిక వెబ్ సైట్ క్లోజ్ చేసుకుంటుందని విమర్శించారు.

మహారాష్ట్రలో ముందుగా పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమికి అధిక సీట్లు దక్కాయి. లోక్ సభ ఎన్నికలు జరిగినా నాలుగు నెలల తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఫలితాలు తారుమారు అయ్యాయి. ప్రిపోల్స్, ఎగ్జిట్ పోల్స్ అంచనాలన్నీ తప్పాయి. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన ఇండియా కూటమి.. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసింది. నాలుగు నెలల్లోనే ఇండియా కూటమికి ఇంతలా ఎందుకు ఢీలా పడిందనే దానిపై మేం అంతర్గత విచారణ చేశాం. ఈ విచారణలో మాకు షాకింగ్ విషయాలు తెలిశాయి.

మహారాష్ట్ర లోక్ సభ, పార్లమెంట్ ఎన్నికల మధ్య గ్యాప్ కేవలం నాలుగు నెలలు మాత్రమే. ఈ నాలుగు నెలల వ్యవధిలోనే కొత్తగా కోటీ ఓటర్లు నమోదు అయ్యారు. నిశీతంగా పరిశీలిస్తే ఇవన్నీ ఫేక్, బోగస్ ఓట్లని తేలింది. ఇలా ఎన్నికల్లో అక్రమాలు చేసి బీజేపీ విజయం సాధించిందని తెలిపారు రాహుల్ గాంధీ. కర్నాటక లోక్ సభ ఎన్నికల్లో కూడా అవకతవకలు జరిగాయని.. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో 1.50 వేల ఫేక్ ఓట్లు చేర్పించారని ఆరోపించారు. ఒక సింగల్ బెడ్ రూమ్ ఇంట్లోనే 40 మందికి పైగా ఓటర్లు ఉన్నారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. కాషాయ పార్టీ భావజాలం భారత రాజ్యాంగానికి విరుద్ధమని, ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు.

# సృష్టి కేసులో తీగ లాగితే డొంక కదులుతుంది..!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తుంది, ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య 24 కు చేరింది, పోలీసులు దర్యా ప్తును మరింత ముమ్మరం చేశారు విచారణలో భాగంగా అక్రమాల సృష్టికి కారకురాలైన ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నుంచి తాజాగా కీలక విషయాలు రాబట్టారు. వైద్య వర్గాల్లో సృష్టి, ఫెర్టిలిటీ కేసు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పెంచింది. తాజాగా ఈ కేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కేజీహెచ్,కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యాలత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్‌వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం. ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ అయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను రూ.5 లక్షలకు కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు సేవలందించాలి.

రాయచోటి, ఆగస్టు08 :(ఉదయం ప్రతినిధి)



ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్. స్వర్ణాంధ్ర -పి -4 కార్యక్రమం, ఐ వీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పి 4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని మార్గదర్శి బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 15 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించిన వాటిపై ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు పాస్ బుక్ సర్వే వంటి అంశాలలో ప్రజలందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పి పి పి మార్గంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా కలెక్టర్లు అందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం ఎస్ ఎం ఏర్పాటుపై పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బొప్పాయి రైతుల నుండి బొప్పాయి కిలో తొమ్మిది రూపాయలకు తగ్గకుండా కొనాలని అంతకు తక్కువగా రైతుల నుండి కొంటె వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకుంటామని రాజంపేట సబ్ కలెక్టర్ భావన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ భావన రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుభాషిని కోడూరు తాసిల్దారు అమర్నాథ్ లతో కలిసి బొప్పాయి రైతుల సమస్యలపై వ్యాపారస్తులు దళారులు సప్లయర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1న జిల్లా కలెక్టర్ బొప్పాయి వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహించి ఆగస్టు 6 నుండి బొప్పాయి కిలో పది రూపాయలకు తగ్గకుండా కొనే విధంగా ఒప్పించడం జరిగిందన్నారు. అయితే బొప్పాయి వ్యాపారస్తులు దళారులు తదితరులు కిలో 08 రూపాయలకు తగ్గించి కొంటున్నారని ఇది రైతులకు చాలా నష్టదాయకంగా ఉంటుందన్నారు. బొప్పాయి కిలో 09 రూపాయలకు తగ్గకుండా కొనాలని అలా కొనకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. చెక్ పోస్టుల దగ్గర వీఆర్వో వి హెచ్ ఓ ట్రాన్స్పోర్ట్ శాఖ సిబ్బంది తదితరులతో కూడిన బృందాలను ఏర్పాటు చేసి లారీలలో వెళ్లే బొప్పాయి 09 రూపాయలకు తగ్గకుండా కొంటున్నారో లేదో తనిఖీ నిర్వహించి పంపాలని రాజంపేట పోలీస్, తహసిల్దార్, తదితర అధికారులను ఆదేశించారు. పుట్టిన బిడ్డ మానసిక శారీరక ఎదుగుదలకు తల్లిపాలే శ్రేయస్కరమని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగారాయచోటి కలెక్టర్ లోని పిజి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూఈ కార్యక్రమంలో ముందుగా తల్లి పాలు ప్రాముఖ్యత గురించి ఏ విధమైన అవగాహనను కల్పించారని, అలాగే మీరు వివరించే సమయంలో మీరు గుర్తించిన విషయాలను తెలపాలని, ఉద్యోగం చేస్తున్న వారికి ఏ విధంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇలాంటి కార్యక్రమాల ఆవశ్యకతను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను అవగాహన కల్పించేందుకు ముందుగా మీరు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో అడగడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తల్లిపాల వలన కలిగే లాభాలను ఇతర పాల వలన కలిగే లాభాల వ్యత్యాసాలను చూపుతూ వారికి అవగాహన కల్పించాలని అలాంటి డేటా మీ దగ్గర ఉంచుకొని వారికి తెలియజేయాలని అన్నారు. ప్రతి తల్లి కాన్పు అయిన గంటలోపు ముర్రు పాలు తన బిడ్డకు తాగించాలని, దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడు తాయన్నారు. బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయని తల్లిపాలుకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియజేశారు. అంతేకాక పుట్టినది మొదలు ఆరు నెలలు పాటు కేవలం తల్లిపాలే తాగించాలని, ఆరు నెలల తర్వాత రెండు సంవత్సరాలు తల్లిపాలుతోపాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని, దీనివల్ల బిడ్డ మరియు తల్లి యొక్క ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని తెలియజేశారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది ముఖ్యంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్, హెల్త్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ అంగన్వాడి ఆయాలు, ప్రతి గర్భిణీ స్త్రీ కి, ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబసభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల లో భాగంగా వారం రోజులపాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా తరచుగా తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరి తల్లి పాలు ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమం చివర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ వారిచే "తల్లి ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా" పోస్టర్స్ ను జాయింట్ కలెక్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హైమావతి, జి ఎస్ డబ్ల్యూ లక్ష్మీపతి, ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ కోటేశ్వరి, సిడి పి ఓ లు, సూపర్వైజర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిరాయింపుల పై స్పీకర్ కీలక వ్యాఖ్యలు.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత విషయంలో, సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. అక్టోబర్ 31,2025లోపు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించామని వారు సమయం కావాలని కోరినట్టు తెలిపారు.

# రూ.35.5 కోట్ల బిల్లులకు రూ.5 కోట్ల లంచం?

విజయవాడ, ఉదయం న్యూస్



రిటైర్మెంట్కు సిద్ధమైన గిరిజన సంక్షేమశాఖ ఈఎన్ సి, సబ్బవరపు శ్రీనివాస్ రూ.5కోట్ల లంచం డిమాండ్ చేస్తూ విజయవాడలో ఏసీబీకి పట్టుబడ్డారు. రూ.25లక్షలు అడ్వాన్స్ తీసుకునే వేళ అరెస్ట్ చేశారు. 2014లో అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆయనపై ఇది మూడోసారి ఏసీబీ చర్య. రూ.35.5 కోట్ల బిల్లుల మంజూరుకు లంచం కోరినట్లు ఆరోపణ.

# పంద్రా ఆగస్టు వేడుకలకు ముస్తాబవుతున్న ఢిల్లీ

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్



పంద్రా ఆగస్టు వేడుకలకు ముస్తాబవుతున్న ఢిల్లీ దేశ రాజధాని ఢిల్లీ 79వ స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబవుతోంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా ఢిల్లీలో పంద్రాగస్టు వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఏ మేరకు ఉన్నతాధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఎగురవేసి, దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. దీంతో ఎర్రకోట వద్ద బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేయనున్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(SIR) ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం ా- సి.పి.ఎం

బేతంచర్ల, ఉదయం న్యూస్:




బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ఎన్నికల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదమని, పౌరుల ఓటు హక్కును ప్రశ్నించి నిబంధనలు ఇందులో ఉన్నాయని, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్ లు ఆరోపించారు. ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకిస్తూ స్థానిక బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు సంజీవ నాయుడు, రామాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖరు లు మాట్లాడుతూ స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ వ్యవస్థ ఎన్నికల సంఘం అని కానీ హోం మంత్రి ఆదేశాలతో ఓటర్ లిస్టులను మార్చేసి లక్షలాదిమందికి ఓటు హక్కును నిరాకరించి బిజెపికి రాజకీయ లబ్ధి చేకూర్చాలని పథకం ఇది అని వారు విమర్శించారు. రెండు నెలల్లో ఎన్నికలు జరగబోతున్న బీహార్లో ఈ ప్రత్యేక సునిశిత పరిశీలన లక్ష్యం ఆ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవడం మాత్రమే కాదు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మతతత్వ అజెండా అమలులో కీలక పరిణామం చోటు చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎస్ఐఆర్ బీహార్ మాత్రమే కాదు దేశమంతటా అమలు చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గత కొన్ని సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా ప్రజలు తిరస్కరించిన పౌరసత్వ చట్ట సవరణ ను(సిఎఎ), జాతీయ పౌరసత్వ రిజిస్టర్(ఎన్ ఆర్ సి) చట్టాలను ఎస్ఐఆర్ పేరుతో దొడ్డి దారిన అమలు చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుని బిజెపి మద్దతు అజెండాలో భాగంగా అమలు చేస్తున్న ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. రేపు దేశమంతా బీహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పరిశీలన చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూన్ 24న ఉత్తర్వులు ఇచ్చిందని, బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ) లు ఫారాలను ఇంటింటికి పంపించేసి ఓటర్లు భర్తీ చేసిన తర్వాత సేకరించి పరిశీలిస్తారని, పై స్థాయి అధికారులు వాటిని మరోసారి పరిశీలించి నిర్ధారిస్తారని, ముసాయిదా ఓటర్ జాబితాలను 2025 ఆగస్టు1 లోగా ప్రచురించి, తుది జాబితాను 2025 సెప్టెంబర్ 30లోగా సిద్ధం చేస్తామని ఆ ఉత్తర్వుల్లో చెప్పారు. తాను భారత పౌరుడినని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్ల పై పెట్టడమంటే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు నిరాకరించడమేనని వారు విమర్శించారు. ఓటర్ల జాబితా పూర్తిగా పరిశీలన కాకముందే బీహార్ లో పెద్ద ఎత్తున విదేశీ ఓటర్లు ఉన్నట్లు బయటపడ్డాయని కొన్ని మీడియా సంస్థలు, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు ప్రచారాన్ని ప్రారంభించారని, ఈ ప్రచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఖండించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ఎస్ ఐ ఆర్ మీద సుప్రీంకోర్టులో వేసిన కేసును విచారించిన ధర్మ శాసనం ఓటర్ ధ్రువీకరణకు ఎంచుకున్న 11 పత్రాలలో ఆధార్ కార్డు, ఎన్నికల సంఘం ఇచ్చిన ఓటర్ కార్డు, రేషన్ కార్డులు ఎందుకు లేవని, ఇప్పుడు ఎందుకు ఈ విచారణ చేస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. అయినా ఎన్నికల సంఘం ప్రజాభిప్రాయాన్ని, ప్రతిపక్షాల అభ్యంతరాలను లెక్కచేయకుండా తన దారిలో తాను పోతుందని, బిజెపి దాన్ని కి వత్తాసు పలుకుతుందని వారు ఆరోపించారు. ఈ లోగా ప్రజల్లో మత దురభిప్రాయం వ్యాప్తి చేయడానికి విదేశీ ఓటర్లు ఉన్నారనే ప్రచారం పెద్ద ఎత్తున మతతత్వ శక్తులు చేస్తున్నాయని వీటిని తిప్పి కొట్టేందుకు ప్రజలంతా ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకించాలని రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ ను ప్రయోగించి ఈసీని అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను కోట్లలో చేర్చి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్షలలో తొలగించే ప్రయత్నం జరిగాలా చేస్తుందని, కేంద్రంలో అధికారం రావడానికి, మిగతా రాష్ట్రాలలో అనుకూలంగా కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేందుకు అనేక కుయుక్తులను పన్నుతుందని ఈ విధానాన్ని వ్యతిరేకించి ప్రజలంతా బిజెపి ప్రభుత్వం అనుసరించే పన్నాగాని తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దిలేటి స్వామి, ఖాజా భాష, సిపిఎం పార్టీ కార్యకర్తలు రామాంజనేయులు, మధుబాబు, రామకృష్ణ, రాజు, జలంధర్, హరికృష్ణ, శ్రీను, ప్రసాద్, శంకర్, కాశన్న, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను నేనేందుకు జైల్లో వేస్తా

ఫామ్‌హౌజ్‌లో ఆయనే బందీ అయ్యారు.! సీఎం రేవంత్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్





బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మరోసారి హాట్ కామెంట్స్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్?ను నేనేందుకు జైల్లో వేస్తానని.. ఫామ్?హౌజ్?లో ఆయనకు ఆయనే బందీ అయ్యారన్నారు. కేసీఆర్ ఫామ్?హౌస్?కు చర్లపల్లి జైలుకు పెద్ద తేడా ఏముందని, ఫామ్?హౌజ్? లో పర్యవేక్షణ ఉంటుంది.. జైల్లో పహారా ఉంటుంది అంతేనన్నారు రేవంత్ రెడ్డి. ఇంకా కొత్తగా ఆయన్ని జైల్లో పెట్టి శిక్షిందేముందని.. ప్రజలు ఓడించి ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేయడమే కేసీఆర్?కు పెద్ద శిక్ష అన్నారు. నెక్స్ట్ టైమ్ కూడా రాష్ట్రంలో అధికారం మాదేనని.. ఇక కేసీఆర్ దుప్పటి కప్పుకుని ఫామ్?హౌస్?లో పడుకోవాల్సిందేనని హాట్ కామెంట్ చేశారు.

మేం దుప్పటి కప్పుకోని పడుకున్నా చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి ప్రజలే మళ్లీ మమ్మల్ని గెలిపిస్తారన్నారు. ఇతరుల ఇంటి వ్యవహారాల్లో వేలు పెట్టకుంటే అధికారం దానంతట అదే వస్తదని బీఆర్ఎస్?కు చురకలంటించారు. తాను ద్వేషపూరిత రాజకీయాలు చేయడం లేదని.. బీఆర్ఎస్ నేతలకు నైతికత గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు. ఇక, జూబ్లీహిల్స్ బై పోల్ గురించి మాట్లాడుతూ. బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్?లో తెలంగాణ కాంగ్రెస్ మహాధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. అక్కడే మీడియా ప్రతినిధులతో చిట్ చాట్?గా మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

# లైంగిక సమ్మతి వయసు 18 ఏళ్లు తప్పనిసరి: కేంద్రం సుప్రీంకోర్టుకు

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్



కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పష్టం చేసింది లైంగిక చర్యలకు సమ్మతి వయసు 18 ఏళ్లు కంటే తక్కువ చేయడం ప్రమాదకరం. 16 ఏళ్లకు తగ్గించాలని సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ చేసిన వాదనను కేంద్రం తోసిపుచ్చింది. అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటి తెలిపిన ప్రకారం, ఈ పరిమితి తగ్గితే బాలలపై నేరాలు, అక్రమ రవాణా పెరిగే ప్రమాదం ఉంది. పోక్సో చట్టం కౌమారదశలో ఉన్నవారి రక్షణకే ఉద్దేశించినదని, వయోపరిమితి తగ్గించడం చట్టవ్యతిరేకమని కేంద్రం పేర్కొంది. ఇందిరా జైసింగ్ అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత చట్టం 16-18 ఏళ్ల మధ్య ఏకాభిప్రాయ ప్రేమ సంబంధాలను నేరంగా చూపుతుందని, ఇది కౌమారదశ యువత హక్కులను ఉల్లంఘిస్తోందని తెలిపారు. లా కమిషన్, పోక్సో చట్టం ప్రకారం,18 ఏళ్ల సమ్మతి వయసుగా కొనసాగించడమే సరైందని గతంలోనే స్పష్టం చేసింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పండుగ సాయన్న జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి!

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఆగస్ట్ 8 , వనపర్తి జిల్లా , వనపర్తి టౌన్ : తెలంగాణ రాబిన్ హుడ్, ప్రజా వీరుడు , బహుజన బంధువు , పెద్దోళ్ళని కొట్టి పేదోళ్లకు పెట్టిన విప్లవ యోధుడు పండుగ సాయన్న జయంతి ఉత్సవాలు ఈరోజు ఉదయం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా %దీజఖీ% ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా %దీజఖీ% రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ పాల్గొన్నారు . చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ 1840 ఆగస్టు 8వ తేదీన పాలమూరు జిల్లా మెరుగోనిపల్లిలో జన్మించిన పేద తెలుగోళ్ళ కుటుంబంలో జన్మించి గ్రామ పెత్తందారులు , భూస్వాములు జాగీర్దారులు జమీందారులు, రజాకార్లకు , నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి , పెద్దోళ్ళని కొట్టి పేదోళ్లకు పంచినా పండుగ సాయన్న పల్లెల్లోకి వచ్చిండంటే ఆకలిగా ఉన్న ప్రజలకు కందులు చేసి సహబంతి భోజనాలలో అందరి ఆకలనిపించేవాడు పండుగ వాతావరణాన్ని కల్పించేవాడు , దొరల గడీలను దోచిపెట్టి , లేదా ఆడపిల్లల పెళ్లిళ్లకు పస్తే, మెట్టలు ఇచ్చి సామూహిక వివాహాలు జరిపించేవాడు , కుల మతాలకతీతంగా దండును బట్టి , దళం ఏర్పరిచి పల్లెలో భూస్వాముల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు కన్నీళ్లు తుడిచిన మహనీయుడు ప్రజా వీరుడు పండుగ సాయన్న , పోరాటాలకు సహించలేని దొరలు భూస్వాములు నిజాం ప్రభుత్వానికి చెప్పి పండుగ సాయన్న తలను నరికి చంపి వేశారు, కాబట్టి పండుగసాయనకు దండలు వేసి దండాలు పెట్టడం కాకుండా నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వ్యతిరేకంగా నేటి దొరలు ముస్తాములకు వ్యతిరేకంగా ఈనాటి తరం ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని ఆ పోరాటాలకు నాయకత్వం వహించాలని చెన్న రాములు ముదిరాజు పిలుపునిచ్చారు. ప్రజా కవి జనజ్వాల రాధాకృష్ణ పండుగ సాయన్న పై రాసిన కవితలను చదివి వినిపిస్తూ పండుగ సాయన్న పోరాట జీవితాన్ని గురించి వివరించారు . నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకొని బానిసత్వానికి వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజా వాగ్గేయకారుడు , అమరవీరుల స్ఫూర్తివేదిక రాష్ట్ర కన్వీనర్ రాజారాం ప్రకాష్ తన ఆటపాట మాటతో పండుగ సాయన్న జీవితంలోని విశేష ఘట్టాలను చాలా ఆసక్తికరంగా వివరించారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు గంధం నాగరాజు మాట్లాడుతూ పండుగ సాయన్న జీవితం ఆదర్శనీయమని ప్రజల కోసం పోరాడి ప్రాణాలర్పించిన వీర యోధుడని జోహార్లు. జిల్లా వికలాంగుల కమిటీ కన్వీనర్ గంధం గట్టయ్య రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ పండుగ సాయన్న దొరలు భూస్వాముల పెత్తనాన్ని ఎదిరించి పేదల బానిసత్వ విముక్తి కోసం పోరాడిన మరపురాని మహాయోధుడు అని ఆ మహనీయుని ఆశయాలు సాధనలో మనం ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల తిరుపతి యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నోజు రవికుమార్ , జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు వి సురేందర్ బాబు, జిల్లా నాటెల్లి కృష్ణయ్య గౌడ్ , మహాజన కార్మిక సమాఖ్య జిల్లా కన్వీనర్ పుట్టపాకల బాలస్వామి , భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మన్యం, గుండె కోటి బీసన్న , నాగనమోని రవి, విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష ఐక్యవేదిక మరో గొప్ప విజయం

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి నిరూపించిన అఖిలపక్ష ఐక్యవేదిక. దాని పర్యావాసమే వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో మేనేజర్ ఐదుగురు కొత్త సిబ్బందిపై వేటు? ఇది సబవేనా ? అసలైన అవినీతిపరులను విడిచిపెట్టి పై ఆఫీసర్లను విడిచిపెట్టి కిందిస్థాయి సిబ్బందిని బలి చేయడం కరెక్టా? ప్రశ్నించిన ఐక్యవేదిక . మొత్తం పైన ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగింది వాస్తవమేనని ఒప్పుకున్నట్లేగా? జిల్లా కలెక్టర్ మున్సిపాలిటీలో మేనేజర్ మరియు వార్డ్ ఆఫీసర్ లను సస్పెన్షన్ చేయడం అధికారులకు ఒక హెచ్చరిక లాంటిది. ఎందుకంటే కొందరు రాజకీయ నాయకుల ఒత్తిడితో మరియు లాలూచీతో ఇందిరమ్మ ఇల్లు అక్రమాలు చేయడాన్నీ అఖిలపక్ష ఐక్యవేదిక బయటపెట్టి గట్టిగా ప్రశ్నిస్తే ఇప్పుడు కొందరు సస్పెండ్ అయ్యారు. దీనివలన అధికారులందరూ తమ తమ విధులు సక్రమంగా నిర్వహించి రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పక్కన పెట్టాలని, అలాగే ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకు సేవ చేస్తే ఎలాంటి ఒడిదుడుకులు ఉండవని అఖిలపక్ష ఐక్యవేదిక సూచిస్తుంది.రాజకీయ నాయకుల సొంత స్వలాభం కోసం అధికారులు బలి ఇవ్వడం మామూలే కొందరు భయపడి కొందరు డబ్బులకు లాలూచీపడి తమ తమ జీవితాలను పణంగా పెట్టడం సరికాదని అందుకే ఇక ముందు ఎవ్వరూ తమ తమ విధుల్లో అలసత్వం ఉండకూడదని అఖిలపక్ష ఐక్యవేదిక సూచిస్తుంది. ఇదంతా కిందిస్థాయి నాయకుల వల్లనే జరిగిందని కొందరు అధికారులు గగ్గోలు పెడుతున్నారనీ ముకుల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారుఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు గౌనికాడి యాదయ్య, కొత్త గొల్ల శంకర్, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, గంధం భరత్, కురుమూర్తి, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు

# దొంగ ఓట్ల చోరీనీ అరికట్టాలి ఎంపీ మల్లు రవి .

**ఉదయం న్యూస్ వనపర్తి**



నేడు న్యూ ఢిల్లీ పార్లమెంట్ హౌస్ ముందు బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కొని చేస్తుందని దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ దారిలో అధికారంలోకి వస్తుందని ఫ్లాకాడ్లు పట్టుకొని ఇండియా అలయన్స్ ఎంపీల తో కలిసి నిరసన తెలిపిన లితెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గౌరవనీయులు డాక్టర్ మల్లు రవి .ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై భారీగా అక్రమాలకు పాల్పడ్డాయి.ఐదు రకాల అవకతవకలతో మోసంఒక్క సెగ్మెంట్ను పరిశీలిస్తేనే,1,00,250 తప్పుడు ఓట్లు తేలాయి. ప్రజాస్వామ్యంపై ఇదో అణు బాంబు,డిజిటల్ ఓటర్ల జాబితాలు ఇస్తే,దేశవ్యాప్త అక్రమాలు బయటికొస్తాయ్న్యాయవ్యవస్థ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ లోక్ సభ నాయకులు రాహుల్ గాంధీ తెలియజేశారని ఎంపీ మల్ల రావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఇండియా అలయన్స్ ఎంపీలు పాల్గొన్నారు.బి

## పారిశుధ్య కార్మికులకు ఉచితంగా చీరలు, యూనిఫామ్ పంపిణీ

**మద్దికేర:ఉదయం న్యూస్**



మద్దికేర మండల కేంద్రంలోని హరిజన కాలనీ నందు గద్దల రాజకుమార్ తల్లి కీర్తిశేషులు గద్దల శాంతమ్మ 25వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు పారిశుధ్య కార్మికులకు బండారు సర్పంచ్ బండారు సుహాసిని, మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా ఎస్సీ అధ్యక్షులు ఆర్ . వెంకటేశ్వర్లు, పాస్టర్ చెరువు ఆనంద్ చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి చీరలు పురుషులకు యూనిఫామ్ వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు భాస్కర్, ఎడవల్లి అంజి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్ పాఠశాలో వరలక్ష్మి వ్రతం



బేతంచర్ల, ఉదయం న్యూస్: బేతంచర్ల పట్టణంలోని గౌరీపేటలో ఉన్న సరస్వతి శిశు మందిర్ మాధ్యమిక పాఠశాలలో అదేవిధంగా శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు సంయుక్తంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాతాకు సరస్వతి దేవికి పూజలు నిర్వహించి తమకు చదువులో బాగా రావాలని విద్యార్థులు కోరుకున్నారు.



# భవిష్యత్తులో రాష్ట్రంలో,దేశంలో కె.సి.ఆర్ కీలకపాత్ర పోషిస్తారు. ప్రతిపక్షంలో ఓడిదుడుకులు సహజం.

**ఉదయం న్యూస్ వనపర్తి**

నాయకులు, కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా స్ఫూర్తిని చాటాలి.పార్టీ వదిలిన నాయకులకు భవిష్యత్తు ఉండదు. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి. అచ్చంపేట నియోజవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సి.ఆర్ 25ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు,ఓడిదుడుకులు,రాజకీయ సంక్షోభాలు తట్టుకొని తెలంగాణ ప్రయోజనాలు కాపాడుతూ పార్టీని ఆకాశమంత ఎత్తులో నిలిపారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓడిదుడుకులు ఉంటాయని అంతమాత్రానికి భయపడిపోయి పార్టీని వీడితే వారూ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్లే అని స్పష్టం చేశారు. పార్టీని కాపాడేది కార్యకర్తలు మాత్రమే నాయకులు కాదని కార్యకర్తల బలమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. అచ్చంపేట నాయకులు,కార్యకర్తలు స్ఫూర్తిని చాటినారని స్వచ్ఛందంగా సమావేశం పెట్టుకొని ఎవ్వరు వెళ్ళినా మాకు కె.సి.ఆర్ నాయకత్వమే శిరోధార్యం అని చెప్పి నిలబడ్డారాని ప్రశంసించారు. త్వరలో మరిన్ని సమావేశాలు,శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ఒక్కో మండలం ఒకరం ఇంచార్జ్ తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని రైతు భరోసా, రైతు రుణ మాఫీ,రైతుకూలీలకు రైతు భరోసా,అత్తకూడలకు 2500,పింఛన్లు 4000అంటే నమ్మి ఆశపడ్డారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్తవి ఇచ్చేవి దేవుడు ఎరుగు ఉన్న సంక్షేమ పథకాలు తొలగించారని,600రోజులలో రైతులు 600మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. కృష్ణా, గోదావరి నది జలాలు సముద్రములో వృథాగా పోతుంటే నిలువరించలేని రేవంత్ సర్కార్ సన్నాసి సర్కార్ అని ఘాటుగా విమర్శించారు. యూరియా కొరత,కరెంట్ కోత,కొనుగోలు కోతలతో రేవంత్ కోతల పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క నాయకుడు పోతే వందలాది నాయకులను తయారు చేసే సత్తా కె.సి.ఆర్ కి ఉందని,నాయకులు కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పని చేయాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే మర్రి.జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి**



బివనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు.హైదరాబాద్ పట్టణం తాజ్ నగర్ గోపనపల్లి తండాలో నివాసంఉంటున్న ఖిల్లా ఘనపురం మండలం ముందరి తండాకు చెందిన సబావత్ హార్య నాయక్ అక్కడే నూతన గృహాన్ని నిర్మించుకున్నారుఈ క్రమంలో శుక్రవారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై స్వయంకృషితో ఎదిగి హైదరాబాదులో నూతన గృహాన్ని నిర్మించుకున్న హార్య నాయక్ కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు కార్యక్రమంలో ఖిల్లా ఘనపురం యువ నాయకులు సాయి చరణ్ రెడ్డి, రవి నాయక్, వెంకటేష్ నాయక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కె.వి.ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ లాలప్ప అక్రమాలు పై సమగ్ర విచారణ చేయాలి,అని DSF,PDSO,RPSF విద్యార్థి సంఘాలు డిమాండ్



**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

శుక్రవారం:-అవినీతి చేసిన ఫీజులను రికవరీ చేసి కాలేజ్ అకౌంట్ లో జమ చేయాలి.ఈ ప్రెస్ మీట్ ను ఉద్దేశించి DSF జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ %ాణూూ% రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ RPSF జిల్లా కార్యదర్శి బాలు మాట్లాడుతూ.....కె.వి.ఆర్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ లాలప్ప అవినీతి, నిధుల పై . ప్రిన్సిపాల్ లాలప్ప 13 సంవత్సరాలుగా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి, ఆయన అక్రమంగా వసూలు చేసిన ఫీజులను రికవరీ చేసి కాలేజీ అకౌంట్లో జమ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.. ప్రిన్సిపాల్ చేసిన అవినీతికి సంబంధించిన ఆధారాలను కూడా వారు అధికారులకు అందజేశారు.విద్యార్థి యువజన సంఘాల డిమాండ్లు13 సంవత్సరాల నుండి విద్యార్థుల నుంచి స్పెషల్ ఫీజులు, అక్యుములేషన్ ఫండ్, అడ్మిషన్ల ఫీజులను పెద్ద మొత్తంలో వసూలు చేసి వాటిని స్వాహా చేశారని ఆరోపించారు కాలేజీ విద్యార్థుల పేర్లు లేకుండా కేవలం సంఖ్యను మాత్రమే చూపిస్తూ, వాటికి అనంతపురం జూనియర్ కాలేజీ సీల్ను, సంతకాలు వేసి ఉపయోగించి నిధులు స్వాహా చేశారని వారు మాట్లాడడం జరిగింది.వాచ్మెన్, స్వీపర్ల జీతాలకు సంబంధించి క్యాష్ పేమెంట్ వోచర్ రిసిప్ట్లపై ఫోర్జరీ సంతకాలు చేశారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.ప్రిన్సిపాల్ కు సంబంధించినటువంటిఅన్ని బ్యాంకు అకౌంట్ల పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు.పేద విద్యార్థులకు ఫీజుల రిఫండ్ చేసే విషయంలో ఫేక్ సంతకాలు పెట్టి అమౌంట్ డ్రా చేశాడని దానిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఆర్జెడి ఉన్నత అధికారి జరిపిన ఎంక్వయిరీ రిపోర్టులో అడ్మిషన్ ప్రక్రియ చేయడం తప్పు మరియు ఒక్కొక్క విద్యార్థుల నుండి 100 రూపాయలు వసూలు చేయడం తప్పు అని ఆర్జెడి గారికి తెలియజేశారు. అయినా కూడా దీనిపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. 2013 సంవత్సరం నుండి అనంతపురం కు బదిలీ అయిన సమయానికి కాలేజ్ అకౌంట్లో ఉన్న అక్యుములేషన్ ఫండ్ పై విచారణ జరిపించాలని కోరారు.ఈ ఆరోపణలపై విజిలెన్స్ అధికారులు వెంటనే దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరపకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని విద్యార్థి సంఘాలుగా హెచ్చరించడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి ఆగస్టు 8**



వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమికి ముందు రోజును వరలక్ష్మీ వ్రతం గా భావించి పండుగ చేసుకోవడం ఆనవాయితీ. శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆవరణలో ఉన్న బ్రహ్మ గుడి వద్ద శాస్రోక్తంగా వరలక్ష్మి వ్రత మాచరించారు. 2,000 మంది పైగా మహిళలు వ్రత పూజల్లో పాల్గొన్నారు లక్ష్మి దేవి మూర్తిని ఏర్పాటు చేసి పూలు ఆభరణాలతో చక్కగా అలంకరించి వేద పండితులు పూజలు చేశారు పట్టణంలోని మహిళలే కాకుండా సమీప గ్రామాల్లోని వారు కూడా వ్రతంలో పాల్గొన్నారు. వరలక్ష్మి దేవికి శాస్రోక్తంగా అర్చకులు పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి,ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## నారాయణ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మి వ్రతం



**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

శుక్రవారం:-స్థానిక ఆదోని నారాయణ పాఠశాలలో ఈరోజు వరలక్ష్మీ వ్రతం పూజ కార్యక్రమమును, నారాయణ పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ గారి అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మీ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మేడం గారు మాట్లాడుతూ వరలక్ష్మీ వ్రతాన్ని చేస్తే సర్వసంపదలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని, అందరూ సుఖసంపదలతో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# అమ్మవారికి పూల అలంకారం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామం వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ సిద్ధ లక్ష్మి గోదాదేవి అమ్మవార్లను పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించారు.

# రాఖీ ఒక పవిత్ర శక్తి



ఉదయం న్యూస్: మానవుల సంఘ జీవితాన్ని సూక్ష్మ శరీరంలోని నీశుద్ధ చక్రం నిర్దేశిస్తుంది. పవిత్రమైన బాంధవ్యాలను వాటిని ఆనందించే వారిలో ఆరోగ్యంగా ఉంటుంది.దీనివల్ల తన జీవితంలో ఎదురయ్యే రకరకాల ఒడుదోడుకులను తట్టుకొని నిలిచే స్థిత ప్రజ్ఞత పొందుతాడు. ఈ స్థితికి చేరాలంటే స్త్రీ,పురుషులు జీవిత భాగస్వాములను తప్ప మిగిలిన వారి పట్ల సోదర సోదరీ భావం కలిగి ఉండాలి.అటువంటి పవిత్రమైన మానవ సంబంధాలు స్థిరపడినప్పుడే నేటి సమాజంలో మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థలోని విశుద్ధ చక్రంలో ఎడమ వైపున సోదరి తత్వానికి ప్రతీకగా శ్రీ విష్ణు మాయ నెలకొని ఉంటుంది.అందుకే సహజ యోగ లు,ధ్యాన సాధన,చేస్తున్నా ప్రతి ఒక్కరూ ఈ సోదర సోదరి బంధాన్ని పవిత్ర శక్తిగా భావిస్తారు తమ దైనందిన జీవితంలో దానికి అనుగుణంగా నడుచుకుంటారు. రాఖీ పండుగను ప్రపంచవ్యాప్తంగా సామూహికంగా జరుపుకుంటారు.

# పి-4 విధానాన్ని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లాలో పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్,దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న %ూ%4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.

పి 4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత,ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు గుర్తించి 67% పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలువంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు. డాక్యుమెంట్లు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, %ూ%4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు ,గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హాజరతయ్య, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు,పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదం :సిపిఎం

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




ఆత్మకూర్ : బీహార్ లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ఎన్నికల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదం అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి సుధాకర్ లు అన్నారు.


శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని దొడ్డి దారిన అమలు చేస్తున్న పౌరసత్వ చట్ట సవరణ వ్యతిరేకించాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఏ. రణధీర్, పి సుధాకర్ లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా ప్రజలు తిరస్కరించిన పౌరసత్వ చట్ట సవరణ జాతీయ పౌరసత్వ రిజిస్టర్ ఎన్సిఆర్ చట్టాలను ఎస్ఐఆర్ పేరుతో దొడ్డిదారిన అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని అందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుంది బిజెపి మతతత్వ అజెండాలో భాగంగా అమలు చేస్తున్న ఎస్ఐఆర్ను వ్యతిరేకించాలని ప్రజల కు సిపిఎం పార్టీ పిలుపునిస్తున్నది. నేడు బీహార్ రేపు దేశమంతా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పరిశీలన చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూన్ 24న ఉత్తర్వులు ఇచ్చిందని బూత్ స్థాయి అధికారులు బిఎల్వోలు ఫారాలు ఇంటింటికి పంపిణీ చేసి ఓటర్లు భర్తీ చేసిన తర్వాత సేకరించి పరిశీలిస్తారని పై స్థాయి అధికారులు వాటిని మరోసారి పరిశీలించిన నిర్ధారిస్తారని ముసాయిదా ఓటర్ జాబితాలను 2025 ఆగస్టు ఒకటిలోగా ప్రచురించి తుది జాబితా 2025 సెప్టెంబర్ 30లోగా సిద్ధం చేస్తామని పేర్కొన్నారని అన్నారు తాను భారత పౌరుడనని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్ల పై పెట్టడం అంటే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు నిరాకరించడమేనని ఓటర్ ల జాబితా పూర్తిగా పరిశీలన కాకముందుకే బీహార్ లో పెద్ద ఎత్తున విదేశీ ఓటర్లు ఉన్నట్లు బయటపడ్డాయని కొన్ని మీడియా సంస్థలు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు ప్రచారాన్ని ప్రారంభించాయి ఈ ప్రచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఖండించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఓటర్లు నమోదుకు పౌరసత్వంతో ముడి పెట్టరాదని తెలుగుదేశం తమ ఆందోళనను ఎన్నికల సంఘం ముందు వ్యక్తం చేసింది ఈ విషయంలో వైసీపీ బీజేపీని బలపరిచే వైఖరి తీసుకుంది బీహార్ లాగానే ఎస్ ఐ ఆర్ ను మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేసింది బీహార్ అనుభవంతోనైనా వైసీపీ తన వైఖరిని పునసంరక్షించుకోవాలని మత ప్రాతిపదికరణ పౌరులను విభజించే బిజెపి కుట్లను ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని సిపిఎం పార్టీగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏ సురేంద్ర,వీరన్న, జి నాగేశ్వరావు, మా భాష, పాల శివుడు, గణపతి, నూర్, తుమ్మలూరు శివకుమార్, రవి, మల్లయ్య, కలిముల్లా, వలి, శీను, భాస్కర్, రియాజ్, రాము, బుజ్జి,విజయ్ పాల్గొన్నారు.

# ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం

## కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్డెన్ అండ్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం.!

## ఏసిపి సదానందం

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజల రక్షణ మరియు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బస్వాపూర్ గ్రామపంచాయతీ మధిర గ్రామం జ్యోతి రామ్ నాయక్ తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా తండా ప్రజలతో మాట్లాడి రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ. ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళల రక్షణకు చట్టాలు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్ 22, స్వాధీనం చేసుకోవడం జరిగింది.వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్లవచ్చని సూచించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు, ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు.

గ్రామంలోఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ, తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాట్సప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1930 డయల్ 100, కాల్ వివరాలు తెలియపరచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహుజన స్టూడెంటు యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ ఆదేశాల మేరకు

జిల్లా అధ్యక్షులు D. పెద్ద స్వామి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో నూతన కమిటీ ఏర్పాటు

**ఆత్మకూరు. ఉదయం న్యూస్**

ఈ కమిటీలో మండల అధ్యక్షులు B వరుణ్,మండల ఉపాధ్యక్షులు షేక్ వలి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ రియాజ్ బాషా , ప్రధాన కార్యదర్శి M. చక్రవర్తి, వర్కింగ్ ప్రసిడెంట్ A. వినయ్ కుమార్, K. మెగా శ్యామ్ లను కమిటీ నాయకులు గా, ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ యూత్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దస్వామి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ప్రతి ఒకరు నిరంతరం పోరాటం చేయాలనీ, పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని విద్యార్థుల హక్కుల పైన అదేవిధంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పైన హాస్టల్ లో ఉన్న సమస్యలపై మరియు కాసుమోటిక్ ఛార్జ్ లు పెంచాలని, ఫ్రీజు రిమెంబర్సిమెంట్ విడుదల చేయాలనీ, విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.



# పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నగరంలోని కరీంనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్ లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ అధికారులకు సూచించారు.

ఈ వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ ఉన్న నీటి కొలనులను అభివృద్ధి చేసి కలువ మొక్కలతోపాటు రకరకాల పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్తగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ వనంలో కలెక్టర్, కమిషనర్ మొక్కలు నాటారు.

# సిట్ విచారణలో పోలీసులు వెల్లడించిన విషయాలను చూసి షాక్ అయ్యా..!

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



6 వేల 500 మంది ఫోన్లను కేసీఆర్ ప్రభుత్వం ట్యాప్ చేసిందినాతోపాటు రేవంత్ రెడ్డి, హరీష్ రావు సహా ఆనాటి మంత్రుల, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పోన్లను కూడా ట్యాప్ చేశారు,నా ఫోన్ ను ప్రతి క్షణం ట్యాప్ చేశారు,గ్రూప్ 1 పేపర్ ను లీక్ అయిన విషయం తెలిసిందే కదా?టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కేసును విచారించిన జడ్జీ ఫోన్లను కూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు కేసీఆర్ఆఖరకు సొంత బిడ్డ కవిత ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు,దేశవ్యాప్తంగా మంచి పేరున్న ఎస్ఐ బి, వ్యవస్థను భ్రష్టు పట్టించారుఎస్ఐబీని అడ్డుపెట్టుకుని బ్లాక్ మెయిల్ చేసి కాంట్రాక్టర్లను, లీడర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసిన నీచులు,ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావు లాంటి లుచ్చాగాళ్లను ఏం చేసినా తప్పులేదు.మావోయిస్టుల పేర్లు చెప్పి నాతోపాటు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ఫోన్లను ట్యాప్ చేశారు.ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దగ్గర 7 కోట్ల రూపాయలు పట్టుకున్నరు, కాంగ్రెసోళ్ల దగ్గర ఎస్ఐబీని అడ్డాగా చేసుకుని కోట్ల రూపాయలు పట్టుకున్నరు.


ఆ పైసలన్నీ ఎటుపోయినయ్.. ట్యాపింగ్ గ్యాంగ్ తిన్నడా? ట్విట్టర్ టిల్లు తిన్నడా? తేల్చాలి

దీనిపై ఈడీకి ఎందుకు లేఖ రాయడం లేదు?తక్షణమే ఎస్ఐబీని అడ్డుపెట్టుకుని కేసీఆర్, ప్రభాకర్ రావు చేసిన వసూళ్ల పర్వంపై విచారణ జరపాలి.ఈడీకి లేఖ రాస్తే తక్షణమే ఈడీ విచారణ చేయించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.కేసీఆర్, కేటీఆర్, సంతోష్ మినహా బీఆర్ఎస్ నేతల ఫోన్లు అన్ని ట్యాప్ అయ్యాయి.సొంత కూతురు ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు కేసీఆర్,

సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి కూడా బాధితుడే కదా,రేవంత్ రెడ్డి ఎందుకు సిట్ విచారణకు హాజరు కావడం లేదు? ఎందుకు స్టేట్ మెంట్ ఇవ్వడం లేదు,కేసీఆర్ తానా అంటే రేవంత్ తందానా అంటున్నారు.అందుకే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను అరెస్ట్ చేయడం లేదు,ప్రశ్నిస్తున్న బీజేపీపై ఎదురు దాడి చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నరు.సీఎం కూడా వెంటనే సిట్ విచారణకు హాజరై స్టేట్ మెంట్ ఇవ్వాలిజడ్జీల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆధారాలతో సహా ఉన్నాయి కదా,జడ్జిలను పిలిచి వాళ్ల స్టేట్ మెంట్ రికార్డు చేసే అధికారం సిట్ పోలీసులకు ఉన్నదా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ అడిగే అధికారం ఈ సిట్ కు ఉందా? ఆనాటి సీఎం కేసీఆర్, ఆయన కొడుకు ట్విట్టర్ టిల్లును పిలిచి విచారించే దమ్ము సిట్ కు ఉందా? దేశవ్యాప్తంగా తెలంగాణ పరువును మంట కలిపిన వ్యవహారమిది.అధికారం కోసం తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకున్నరుగద్దెనెక్కినంక ఫోన్లను ట్యాప్ చేస్తూ తెలంగాణ ప్రజల ఎమోషన్ ను వాడుకున్నరు.సాక్షాత్తు నాటి రాష్ట్ర ప్రభుత్వమే తెలంగాణ పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాచేలా నీచానికి పాల్పడిందిసిట్ విచారణ పేరుతో ఇక డ్రామాలు ఆపండి.సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయండిమీరు లేఖ రాస్తే సీబీఐ విచారణకు కేంద్రం సిద్ధం.సీబీఐ నేరుగా విచారణ చేసే అధికారముంటే కేసీఆర్, ఆయన కొడుకును ఎప్పుడో బొక్కలో వేసేవాళ్లం.సిట్ అధికారులిచ్చిన నోటీసుల మేరకు విచారణకు హాజరైన. నా ఫోన్లను ప్రతి క్షణం ట్యాప్ చేసినట్లు తేలింది. నేనే షాక్ కు గురయ్యే విషయాలన్నీ బయటకు వచ్చాయి. మావోయిస్టుల పేరు చెప్పి ఫోన్లను ట్యాప్ చేశారు. నాతో పాటు రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. మొట్ట మొదట ఫోన్ ట్యాపింగ్ విషయాన్ని బయట పెట్టింది కూడా నేనే. నిజంగా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరుతున్నా.

# మద్దూరు మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక పర్యటన

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



మద్దూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెంటెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ డా. రజిత లీవ్ లెటర్ జిల్లా వైద్య శాఖ అధికారులకు పంపించి సెలవు తీసుకున్నట్లు తెలపగా డిప్యూటీ డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ లో మాట్లాడి నిజనిర్ధారణ చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఓ పి రిజిస్టర్ రాయాలని నర్సులు రాస్తూ మీరే మెడిసిన్ లు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఆయుష్ డాక్టర్ నాజ్య తో మాట్లాడుతూ మండలంలో చేస్తున్న ఆక్టివిటీస్ గురించి అడిగారు. ల్యాబ్ గదినీ వెరిఫై చేస్తూ రోజు వారిగా ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారనీ ఆరా తీశారు. స్టోర్ గదిలో పరిశీలిస్తూ పలు రకాల మెడిసిన్ లను చెక్ చేశారు కాలం చెల్లిన మెడిసిన్ లను వాడకూడదని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు.

మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. నిర్మాణంలో ఉన్న చిలుక లక్ష్మీ ఇంటిని పరిశీలిస్తూ ఇంజనీర్ అధికారులు బేస్ మెంట్ పూర్తయిన ఫోటోలు తీసుకున్న పేమెంట్ రాలేదని అడగ్గా ఏలాంటి సాంకేతిక సమస్యలు లేకుంటే అతి త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని తెలిపారు. మోతే చంద్రమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బేస్మెంట్ పూర్తి మొదటి విడత పేమెంట్ వచ్చినట్లు కలెక్టర్కు తెలిపారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని సూచించారు.

మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయిన కూడా పిఎచ్ సి లో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్ లు గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ కంటి వైద్య డాక్టర్ భాస్కర్ రెడ్డి రిజిస్టర్ లో సంతకం పెట్టి ఫీల్డ్ లో వెళ్లినట్లుగా తెలపగా ఫోన్ వీడియో కాల్ లో ఫీల్డ్ లో లేకుండా బయట ఉన్నట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి గైర్హాజరైనా డాక్టర్లు, కంటి డాక్టర్ పైన విచారణ జరిపి కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా అలాగే ఇద్దరు స్టాఫ్ నర్సు డిప్యూటేషన్ లు రద్దు చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నందున పైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో పైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని పలువురు గ్రామస్తులు కలెక్టర్ కి పిటిషన్ అందజేశారు. వైద్యం చేయడం లో నిర్లక్షం వహిస్తే సహించేది లేదని తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అలాగే పిఎచ్ సి లో మేజర్-మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

మద్దూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలాంటి కేసులు పెండింగ్లో ఉన్నాయో ఆన్లైన్లో పరిశీలించారు. డిస్పోజల్ ప్రక్రియ వేగంగా చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.

కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బీసీ సెల్ కార్యలయం

## మరియు వ్యవసాయ కళాశాల అనుబంధ సెమినార్ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్,రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, విసి అల్దాస్ జానయ్య, బీసీ సెల్ ఇంచార్జి డా,దామోదర్ రాజు, ప్రొఫెసర్లు, బీసీ సంఘాల విద్యార్థులు, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బీసీ విభాగం ఏర్పాటు చేసుకున్నందుకు శుభాకాంక్షలు.
60 సంవత్సరాలుగా యూనివర్సిటీ లో బీసీ విభాగం లేదు.
బీసీ ఉద్యోగస్తులను, విద్యార్థులను అందరు కలిసే విధంగా బీసీ విభాగం ఏర్పాటు చేసుకున్నాం
బలహీన వర్గాల ప్రతినిధ్యానికి జరుగుతున్న పోరాటంలో రాజకీయ పార్టీలు మాత్రమే పాల్గొంటున్నాయి.
కుల గణన జరిపిన తరువాత బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలు రిజర్వేషన్లు సాధించుకోవడానికి తెలంగాణ ఉద్యమం మాదిరి అన్ని వర్గాలు భాగస్వామ్యం కావాలి.ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ యూనివర్సిటీ లో బీసీ విభాగం ఏర్పాటు చేసుకున్నామో .. అలాగే ప్రతి సంస్థ,ప్రతి ఉద్యోగుల సంస్థల్లో, కార్యాలయాల్లో బీసీ విభాగం ప్రారంభించాలి.
జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో బీసీ విభాగానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి స్థానిక శాసన సభ్యులు 10 లక్షలు రూపాయలు సహకరిస్తున్నారు.
విద్యార్థి నాయకుడిగా అనేక సార్లు ఈ యూనివర్సిటీ కి వచ్చా ఇప్పుడు మంత్రిగా ఇక్కడ పాల్గొన్న.
విసి జానయ్య గారు ప్రభుత్వం మొత్తాన్ని ముఖ్యమంత్రి,మంత్రులను ఇక్కడికి తోసుకొచ్చారు.మా ప్రభుత్వం వ్యవసాయ యూనివర్సిటీ కి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తుందిమారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్రవేత్తల సలహాలు, ఆధునిక యాంత్రీకరణ పై అన్ని రకాల సలహాల తో వ్యవసాయం పండగ లాగ జరగాలి.రైతు దేశానికి వెన్నుముఖ. ఈ యూనివర్సిటీ ఎంతో ఉపయోగపడాలి..విద్యార్థులు నేర్చుకున్న దానిని ఫీల్డ్ లో ఉపయోగించాలి.
బీసీ స్కాలర్ షిప్ పై విషయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

# మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

**భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు**

వాషింగ్టన్: భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్– అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్ల భారతీయులకు ఇంధన భద్రత
అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# స్మార్ట్ మీటర్లతో సామాన్యుల నడ్డి విరుగుతుంది.. జేఏసీ




ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

కూటమి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విడిచిందుకే స్మార్ట్ మీటర్లకు అనుమతి ఇస్తోందని ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు భాషా పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో ప్రజా సంఘాలు కుల సంఘాలు హక్కుల సంఘాల నేతలతో స్మార్ట్ మీటర్ల పై వారు చర్చించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఆదాని, అంబానీ కుటుంబాలకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవలు చేస్తున్నాయి తప్ప సామాన్యుల గోడు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వాడకంతో విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితిలో సామాన్యుడు ఉన్నారని అన్నారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదానీ అంబానీల సేవలే కాక సామాన్యుల ఆర్థిక స్థితిగతులపై కూడా దృష్టి సారించి స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %CITU% జిల్లా జాయింట్ సెక్రటరీ నాయకులు శ్రీనివాసులు, లాయర్ గౌస్,హ్యూమన్ రైట్స్ పెద్దన్న ఓబన్న, లాయర్ వలి, నూర్ భాష సంఘం నాయకులు దూదేకుల దస్తగిరి,%JAC% బైజన్, నూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపినట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్–అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ
దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు.
ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది.
మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

మాస్కో:గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్–రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్–అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు–ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ– కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్–రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

**నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం**

న్యూఢిల్లీ: అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రి–టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# భారతదేశ స్వాతంత్ర్య పోరాటం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం 83 సంవత్సరాలు పూర్తి చేసుకుని 84వ క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలను పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ తరఫున అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం రెగ్యులర్, ఆళ్లగడ్డ ప్రిన్సిపాల్ మేడం ఫిర్దోస్ అంజుమ్ గారి సహకారంతో ఎం సంతోషి కుమారి పిడి, విజయ జ్యోతి పిఈటి, రత్నమ్మ భారతి మరియు విద్యార్థులతో కలిసి జాతీయ జెండాల ప్రదర్శనతో జాతిపిత మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల అర్పించి జాతిపిత మహాత్మా గాంధీజీ, నెహ్రూజీ, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అమర్ రహే అంటూ పేరుపేరునా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ మరియు మహిళా స్వాతంత్ర్య సమరయోధులైన అరుణ అసఫ్ అలీ, శ్రీమతి సరోజినీ నాయుడు, ఉషా మెహతా, మాతాంగిని హజ్రా, బేగం ఐజాక్ రసూల్ సుచేత కృపలాని దుర్గాబాయి దేశ్ ముక్ అమర్ రహే అంటూ నినాదాలతో భారత్ మాతాకీ జై వందేమాతరం జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి భారత స్వాతంత్ర్య పోరాట యోధులకు ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం చారిత్రాత్మక కీలక ఘట్టం 1942 సంవత్సరం ఆగస్టు ఎనిమిదో తేదీన బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో రాత్రి గాంధీజీ గారు క్విట్ ఇండియా ఉద్యమ సభలో ప్రసంగిస్తూ డూ ఆర్ డై కరేంగే య మరెంగే సాధించండి మరణించండి అంటూ నినాదం ఒక సమర నినాదమై యావత్ భారతజాతిలో స్వాతంత్ర్య ప్రేరణ కలిగించి ప్రజలందరూ స్వాతంత్ర్య సంగ్రామం సాగించి బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా నిరసనలతో బ్రిటిష్ వారిని గడగడ లాడించి చివరికి 19 47 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చేందుకు క్విట్ ఇండియా ఉద్యమం చిరస్మనయంగా నిలిచిపోయింది

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

తిరుమల: శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా
స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం డేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.







ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.

ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.

స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.

సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే





# పిల్లలు హెూంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?



పిల్లలు హెూంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు ఆడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హెూంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హెూంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హెూంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హెూంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హెూంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హెూంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హెూంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హెూంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొండిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హెూం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హెూంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హెూం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హెూంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హెూంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హెూంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హెూంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హెూం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హెూం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హెూం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హెూం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హెూంవర్క్ చేయవద్దు. బట్టీ వద్దు.. పిల్లలు బట్టీ పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హెూం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.





# తిన్నా షుగర్ పెరగదు..!

దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ - 5 కప్పులు, బియ్యం - 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు - 6

పిస్తా పొడి - 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ - 1/4 స్పూన్, బాదం పప్పులు - 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 - 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగి ఓట్స్ లడ్డు..

రాగి పిండి - కప్పున్నర, ఓట్స్ - కప్పు, ఖర్జూరాలు - 20, పాలు - 1/4 కప్పు, నెయ్యి - టేబుల్ స్పూన్, యాలకుల పొడి - 1 టీస్పూన్, తెల్ల నువ్వులు - 1/4 కప్పు, కొబ్బరి పొడి - 1/4 కప్పు, తేనె- 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు - 1 కప్పు, గోధుమ పిండి - 1/2 కప్పు, సేమియా - 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ - 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ - 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి -1/4 స్పూన్, ఉప్పు - చిటికెడు, బేకింగ్ పౌడర్ - 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ - 2 చిటికెలు, వెన్న - 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ - 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు - 1 కప్పు, నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్, నీళ్లు - 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.





# స్కిన్ మెరుస్తుంది..







ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచురల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.


పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది.ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూ౧% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది



# వామ్మో రన్ టైమ్ అంతా...

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ది రాజా సాబ్ టాకీ పార్ట్ షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పాటల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. తాజాగా నిర్మాత విశ్వప్రసాద్ ఈ సినిమా రన్‌టైమ్ పై స్పందించారు. మొత్తం నాలుగున్నర గంటల ఫుటేజ్ రెడీ అయిందని, ఎడిటింగ్ తర్వాత సినిమా 2 గంటల 45 నిమిషాలు లేదా 3 గంటల రన్‌టైమ్‌లోకి కుదించబడుతుందని తెలిపారు. ఫ్యాన్స్ కోరుకునే మాస్, కామెడీ, పాటలు, విజువల్స్ అన్నీ ఉండబోతున్నాయని చెప్పారు. అలాగే రాజాసాబ్ 2 కూడా కచ్చితంగా ఉంటుందన్నారు.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న రొమాంటిక్ హారర్ మూవీ ' ది రాజా సాబ్ '. ఇందులో ప్రభాస్ రెండు విభిన్న లుక్స్ కనిపించనుండగా.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ సినిమాపై అంచనాల్ని భారీగా పెంచేసింది. అందులో డార్లింగ్ కామెడీ టైమింగ్ చూసి వింటేజ్ ప్రభాస్‌ని గుర్తుకుతెచ్చాడని ఫ్యాన్స్ సంబరపడిపోయారు. ప్రస్తుతం టాకీ పార్ట్ షూటింగ్ పూర్తికాగా.. సాంగ్స్ షూటింగ్ వర్క్ మిగిలి ఉంది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సంబంధించిన ఎన్నో విశేషాలను తాజా ఇంటర్వ్యూలో విశ్వప్రసాద్ షేర్ చేసుకున్నారు. 'ది రాజా సాబ్' రిలీజ్‌పై వస్తోన్న ఊహాగానాలు, రన్ టైమ్, సీక్వెల్ గురించి స్పందించారు. "ది రాజా సాబ్' షూటింగ్ అక్టోబర్‌కి కంప్లీట్ అవుతుంది. మొత్తం సినిమా ఫుటేజీ నాలుగున్నర గంటలు వస్తుంది. దాన్ని ఎడిట్ చేసి 3 గంటలు లేదా 2.45 గంటలకు కుదించేలా ప్లాన్ చేస్తాం. ప్రభాస్ నుంచి ప్రేక్షకులు ఏం కోరుకుంటారో అన్నీ ఇందులో ఉంటాయి. కామెడీ, రొమాన్స్, సెంటిమెంట్, యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, స్టోరీ, విజువల్ గ్రాండియర్.. ఇలా అన్నీ ఉంటాయి. ప్రభాస్ కెరీర్లో ఇది బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా నిలుస్తుందని కచ్చితంగా చెప్పగలను. 'ది రాజా సాబ్'కి సీక్వెల్ కూడా ఉంటుంది. కానీ ఆ కథ దీనితో కంటిన్యూటీ ఉండదు. అది పూర్తిగా వేరే కథ' అని చెప్పుకొచ్చారు విశ్వప్రసాద్.

'ది రాజా సాబ్' చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 5న రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం, వీఎఫ్ఎక్స్ వర్క్‌కి చాలా టైమ్ పట్టే ఛాన్స్ ఉండటంతో విడుదల వాయిదా పడేలా ఉందంటూ వార్తలొస్తున్నాయి. దీనిపై తాజా ఇంటర్వ్యూలో విశ్వప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. "ది రాజా సాబ్' చిత్రాన్ని తెలుగు బయ్యర్లు సంక్రాంతి సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 9న రిలీజ్ చేయమని అడుగుంటే, హిందీ బయ్యర్లు మాత్రం డిసెంబర్ 5నే విడుదల చేయాలని కోరుతున్నారు. మరోవైపు ప్రభాస్ ఫ్యాన్స్ కూడా సంక్రాంతికి రిలీజ్ చేస్తేనే బాగుంటుందని రిక్వెస్ట్ చేస్తున్నారు. ప్రస్తుతానికి అయితే మేం డిసెంబర్ 5 లేదా 6వ తేదీన రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నాం. ఇప్పటికే చాలా సినిమాలు సంక్రాంతికి కర్చీఫ్ వేసుకుని ఉన్నాయి. ప్రభాస్ సినిమా వస్తోందంటే కొన్ని చిత్రాలు వెనక్కి వెళ్లకతప్పదు' అన్నారు విశ్వప్రసాద్.



# నేను చేసిన మంచే కాపాడుతుంది..

ఫీనిక్స్ ఫౌండేషన్ నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, హీరో తేజ సజ్జా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి రక్తదానం ప్రాధాన్యతపై మాట్లాడుతూ, తన బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు స్ఫూర్తినిచ్చిన జర్నలిస్ట్ కథను గుర్తు చేసుకున్నారు. తేజ సజ్జా రక్తదానం చేయడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. ఒకసారి తన బ్లడ్ బ్యాంక్ సేవల ద్వారా ఓ మహిళ కుమారుడు బతికాడని తెలుసుకొని తాను భావోద్వేగానికి లోనయ్యానని చెప్పారు. సోషల్ మీడియాలో విమర్శలపై స్పందించకపోవడం వెనుక తన మంచితనమే సమాధానమని స్పష్టం చేశారు.

తెలుగు సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్ చిరంజీవి అంటే ఓ చరిత్ర. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి ఇప్పుడు ఇండస్ట్రీనే శాసించే స్థాయికి చేరారు. తనను అభిమానులు ఎంతగా ఆరాధిస్తారో... ఆయన కూడా అభిమానులకు అంతే ప్రాధాన్యత ఇస్తారు. అందుకే దేశంలో అత్యధిక అభిమాన సంఘాలున్న హీరోగా గుర్తింపు పొందారు. తనను ఇంత వాడిని చేసిన సమాజానికి ఏదైనా చేయాలన్న సంకల్పంతో బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్‌లు ఏర్పాటు చేశారు. కరోనా టైమ్‌లో ఆక్సిజన్ సిలిండర్లు ఉచితంగా అందించి కొన్ని వేల మంది ప్రాణాలు కాపాడారు. ఇండస్ట్రీలో ఎవరికి ఏ సమస్య వచ్చిన ఇప్పుడు చిరంజీవే పెద్దగా మారి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అలాంటి వ్యక్తిపైనా పడి ఏడ్చే వాళ్లు చాలామంది ఉంటారు. చిరంజీవి వ్యక్తిత్వం గురించి, ఆయన ఫ్యామిలీ గురించి మీడియాలోనూ, సోషల్‌మీడియాలోనూ కొందరు విమర్శలు చేస్తుంటారు. తనను ఎవరేమన్నా పట్టించుకోకుండా తన పనేదో తాను చూసుకుంటూ ఉండటమే ఆయన ప్రత్యేకత.

ఫీనిక్స్ ఫౌండేషన్ సహకారంతో బుధవారం జరిగిన రక్తదాన కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి, యువ హీరో తేజ సజ్జా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తను చేస్తోన్న మంచి గురించి, తనపై విమర్శలు చేసే వారి గురించి భావోద్వేగంగా మాట్లాడారు. 'కొంతకాలం క్రితం ఓ రాజకీయ నాయకుడు నా గురించి అవాకులు చెవాకులు మాట్లాడాడు. ఆ తర్వాత ఆయన వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించడానికి వెళ్లగా అక్కడ ఓ మహిళ ఆయన్ని నిలదీసింది. చిరంజీవిని అన్ని మాటలు ఎందుకన్నావ్ అంటూ అందరి ముందు ఆ నాయకుడిని కడిగి పారేసింది. దీంతో కొందరు జర్నలిస్టుల ద్వారా ఆమె గురించి తెలుసుకునేందుకు ప్రయత్నించా. నువ్వు చిరంజీవి అభిమానివా అని వాళ్లు అడిగితే నేను ఆయన వ్యక్తిత్వానికి అభిమానిని అని ఆమె చెప్పినప్పుడు నా మనసు చలించిపోయింది. చిరంజీవి వల్లే తన బిడ్డ ప్రాణాలు దక్కాయని ఆమె చెప్పడంతో భావోద్వేగానికి గురయ్యా. మిమ్మల్ని చాలామంది సోషల్‌మీడియాలో ట్రోల్ చేస్తుంటారు కదా మీకేమీ అనిపించదా అని సన్నిహితులు నన్ను అడుగుతుంటారు. నేను చేసిన మంచి, నేను పొందుతోన్న అభిమానం, ప్రేమే నాకు రక్షణ కవచాలు. నేను తిరిగి మాట్లాడక్కర్లేదు. నేను చేసిన మంచే మాట్లాడుతుందని చెబుతుంటా. ఆ ఘటన తర్వాత ఆ రాజకీయ నాయకుడు మళ్లీ నా గురించి ఎక్కడా మాట్లాడలేదు. ఆయనకు తెలియకపోయినా ఇంట్లో భార్య అయినా ఇదేం పని అని మందలించే ఉంటుంది. అందుకే నేను దేనికీ స్పందించను' అని భావోద్వేగానికి గురయ్యారు చిరంజీవి.

# డేవిడ్ రెడ్డిగా మంచువారబ్బాయి

మంచు మనోజ్ హీరోగా ఇండస్ట్రీలో 21 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకులకు థ్యాంక్స్ చెబుతూ తన 21వ సినిమాను అధికారికముగా ప్రకటించారు. పనిలో పనిగా టైటిల్ పోస్టర్ ను కూడా లాంచ్ చేశారు. ఇది 1897–1922 మధ్య కాలంలో జరిగిన కథతో తెరకెక్కే హిస్టారికల్ యాక్షన్ డ్రామా అని తెలిపారు. 'భైరవం' సినిమాతో విలన్ గా రీఎంట్రీ ఇచ్చిన మంచు మనోజ్.. ఇప్పుడు మళ్లీ హీరోగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరి ఈ సినిమాతో మంచు వారబ్బాయి ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. సీనియర్ నటుడు మంచు మెహన్ బాబు తనయుడిగా బాలనటుడిగా తెరంగేట్రం చేశాడు మంచు మనోజ్. పదేళ్ల వయసులో 'మేజర్ చంద్రకాంత్' (1993) సినిమాలో నటించాడు. ఆ తర్వాత మరికొన్ని చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన మనోజ్.. 'దొంగ దొంగది' అనే చిత్రంతో హీరోగా పరిచయమయ్యారు. 2004 ఆగస్టు 6న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర విజయం సాధించింది. ఈ మూవీ వచ్చి నేటితో సరిగ్గా 21 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా మనోజ్ తన కొత్త చిత్రాన్ని ప్రకటించారు.


రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగా 21 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న నేపథ్యంలో తన 21వ చిత్రాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాకి 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలిపారు. 1897 – 1922 మధ్య కాలంలో జరిగిన కథతో ఈ చిత్రం రూపొందనుందని, హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తారని వెల్లడించారు. ఇన్నేళ్లుగా తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రేక్షకులు ధన్యవాదాలు తెలుపుతూ పోస్ట్ పెట్టారు. "కృతజ్ఞతతో నిండిన హృదయంతో సినీ రంగంలో నా ప్రయాణానికి నేటితో 21 సంవత్సరాలు. నేను ఇష్టపడే సినీ రంగంలో ఇప్పటికీ ఉన్నందుకు నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. అదే ప్రేమ, ఆశతో నా 21వ చిత్రంగా 'డేవిడ్ రెడ్డి' రూపొందనుందనే విషయాన్ని పంచుకుం టున్నాను. ఇది 1897 – 1922 మధ్య జరిగిన ఒక ముడి, ఇంటెన్స్, హై–ఆక్టేన్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా. దీనిని విజనరీ హనుమ రెడ్డి యక్కంటి జీవం పోస్తున్నారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఇన్ని సంవత్సరాలు నా వెంట నిలిచినందుకు ధన్యవాదాలు.



రాబోయే మూవీ కోసం ఎంతో ఉత్సాహంగా ఉన్నాను" అని మనోజ్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా టైటిల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు.

మనిషి ముఖ చిత్రాన్ని తలపించేలా డిజైన్ చేసిన 'డేవిడ్ రెడ్డి' టైటిల్ పోస్టర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించి, ఢిల్లీలో పెరిగి, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిస్తున్నాడు. తిరుగుబాటు మొదలైంది" అని టైటిల్ పోస్టర్ లో పేర్కొన్నారు. చూస్తుంటే మంచు మనోజ్ ఏదో పెద్ద కథనే భుజానికి ఎత్తుకున్నట్లు అర్థమవుతోంది. 'భైరవం' చిత్రంతో విలన్ గా రీఎంట్రీ ఇచ్చిన మంచు వారబ్బాయికి ఈసారి హీరోగా ఎలాంటి సక్సెస్ దక్కుతుందో వేచి చూడాలి.

# ఈడీ విచారణకు హాజరు



నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ప్రముఖ నటుడు విజయ్ దేవరకొండ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఈ యాప్‌లకు ప్రచారం చేసిన నేపథ్యంలో ఆయన్ని ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి అందుకున్న పారితోషికాలు, కమీషన్లపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదే కేసులో ఇప్పటికే నటుడు ప్రకాశ్ రాజ్‌ను విచారించిన ఈడీ, రానా దగ్గుబాటి (11వ తేదీకి), మంచు లక్ష్మీ (13వ తేదీకి) విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది. టాలీవుడ్‌లో పలువురు ప్రముఖులు ఈ కేసులో దర్యాప్తులో ఉండటం కలకలం రేపుతోంది.

బెట్టింగ్ యాప్ కేసులో విచారణ నిమిత్తం హీరో విజయ్ దేవరకొండ ఈరోజు (ఆగస్టు 6) ఈడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది ఆత్మహత్యలకు కారణమైన బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తోన్న 29 మంది సెలబ్రెటీలపై గతంలో తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిలో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, నయన పావని, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, విష్ణు ప్రియ, రీతూ చౌదరి. యాంకర్ శ్యామల, వర్షిణి, శోభాశెట్టి, అమృత చౌదరి, నేహ పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, సుప్రీత ఉన్నారు. వీరం దరికీ బెట్టింగ్ యాప్స్ కంపెనీల నుంచి భారీ మొత్తంలో చెల్లింపులు జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరితో ఆయా కంపెనీలు చేసుకున్న అగ్రిమెంట్లు, వారి బ్యాంక్ ఖాతాల్లోకి డిపాజిట్ అయిన నగదు వివరాలను సేకరించారు. అయితే ఈ వ్యవహారంతో మనీ లాండరింగ్ జరిగి ఉండొచ్చన్న అనుమానంతో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా రంగంలోకి దిగింది. ఆయా సెలబ్రెటీలపై కేసు నమోదు చేసి విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసులు పంపింది. ఇదే కేసుకు సంబంధించి విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ జులై 31న ఈడీ విచారణకు హాజరయ్యారు. విజయ్ దేవరకొండకి కూడా గతంలోనే ఈడీ నోటీసులు జారీచేయగా షూటింగ్ వల్ల రాలేకపోతున్నానని లేఖ పంపించారు. దీంతో ఆగస్టు 6న తప్పకుండా రావాలని ఈడీ మరో నోటీస్ పంపించింది. ఈ నేపథ్యంలోనే తన బ్యాంక్ స్టేట్‌మెంట్లతో సహా ఈడీ విచారణకు హాజరయ్యారు.

# 'వార్ 2'పై ఓపెన్ అయిన ఎన్టీఆర్



సినీ ప్రేక్షకులు ఇప్పుడంతా ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మూవీ ' వార్ 2 '. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తోన్న ఈ మల్టీస్టారర్ మూవీలో హృతిక్ రోషన్ , జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్నారు. కియారా అద్వాణీ హీరోయిన్. ఆయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 14న ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తుండటం విశేషం. ఆ క్రేజ్ దృష్ట్యా తెలుగు థియేట్రికల్ రైట్స్‌ని రూ.80 కోట్లకు కొనుగోలు చేశారు సూర్యదేవర నాగవంశీ. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఆయనే రిలీజ్ చేస్తున్నారు. ఓ డబ్బింగ్ చిత్రానికి అంత మొత్తం పెట్టడం అన్నది ఓ రికార్డుగా చెప్పొచ్చు. అయితే ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. సినిమా ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎన్టీఆర్ ఫ్యాన్స్ కళ్లుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.

రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో 'వార్ 2' యూనిట్ ప్రమోషన్ల జోరు పెంచింది. ఈ నేపథ్యంలోనే ప్రముఖ మ్యాగజైన్ ఎస్క్వైర్ ఇండియాకి ఎన్టీఆర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన విశేషాలు తెగ వైరల్ అవుతున్నాయి. 'సినిమా రంగానికి సంబంధించి సౌత్, నార్త్ అన్న తేడా లేదు. ఇది ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ. 'ప్రేక్షకులకి నచ్చేలా సినిమా తీయగలిగితే భాష అనేది అడ్డంకి కాదు. హిట్ అవ్వడాని ప్రత్యేక ఫార్ములా అవసరం లేదు' అని రాజమౌళి ఓ సందర్భంలో చెప్పారు. బలమైన స్క్రిప్ట్, కథ ఉండటం వల్లే నేను 'వార్ 2' చేయడానికి అంగీకరించాను. హృతిక్ రోషన్‌తో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉంది. నేను జీవితంలో ఏదీ ప్లాన్ చేసుకోను. వచ్చిన అవకాశాలను నిజాయతీగా వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడమే నా విజయ రహస్యం' అని చెప్పుకొచ్చారు జూనియర్ ఎన్టీఆర్.

# 'ఖైదీ 2' అప్‌డేట్ ఇచ్చిన లోకేష్ కనగరాజ్..

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'ఖైదీ' ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా 'ఖైదీ 2'పై స్పందించిన లోకేష్, స్క్రిప్ట్ ఇప్పటికే రెడీ అయిందని వెల్లడించాడు. దాదాపు 30–35 పేజీల స్ట్రాంగ్ స్క్రీన్‌ప్లే రెడీగా ఉందనీ, కథపై తాను ఎగ్జైటెడ్‌గా ఉన్నానని చెప్పాడు. ప్రస్తుతం 'కూలీ' పూర్తైన తర్వాతే 'ఖైదీ 2' షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈసారి ఖైదీ రిటర్న్ మరింత మాస్, మరింత ఎమోషనల్‌గా ఉంటుందని హింట్ ఇచ్చాడు. మొదటి పార్ట్‌లో యాక్షన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న డిల్లీ పాత్ర, ఈసారి మరింత బలంగా తిరిగి వస్తుందన్న ఆసక్తి పెరిగింది. కోలీవుడ్‌లో ఇప్పుడు మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్‌గా మారిపోయాడు లోకేష్ కనగరాజ్ . ఆయనతో సినిమాలు తీసేందుకు స్టార్ హీరోలు క్యూ కడుతున్నారు. మాస్టర్, ఖైదీ, విక్రమ్, లియో... చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్.. తాజాగా సూపర్‌స్టార్ రజినీకాంత్‌తో 'కూలీ' చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ మూవీలో అక్కినేని నాగార్జున శ్రుతిహాసన్, ఉపేంద్ర, అమీర్‌ఖాన్, సత్యరాజ్ కీలకపాత్రల్లో నటించారు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. లోకేష్ సినిమాల్లో ప్రత్యేకంగా ఉండే సినిమాటిక్ యూనివర్స్. ఒక సినిమాలో కనిపించిన పాత్ర మరో సినిమాలో ఎంట్రీ ఇవ్వడమే దీని ప్రత్యేకత. సౌత్‌లో ఈ సంప్రదాయానికి బీజం వేసింది లోకేషే. 'కూలీ' తర్వాత లోకేష్ కనగరాజ్ కార్తితో ' ఖైదీ 2 ' తీయనున్నాడు. గతంలో వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'ఖైదీ' మూవీ ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఈ మూవీకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడొస్తుందా అని అందరూఎదురుచూస్తున్నారు. సీక్వెల్‌లో కార్తి పాత్ర ఎలా ఉండబోతుంది, సినిమాటిక్ యూనివర్స్ కింద ఇందులో ఏ పాత్రలు ఎంట్రీ ఇవ్వనున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ చిత్రం గురించి లోకేష్ కనగరాజ్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. "ఖైదీ 2' స్క్రిప్ట్ రాయడం ఇప్పటికే పూర్తయింది. 30–35 పేజీల స్క్రీన్‌ప్లే రెడీగా ఉంది. స్టోరీ చాలా బాగా వచ్చింది. ఎప్పుడెప్పుడు సెట్స్ మీదికి వెళ్తుందా అని నేను కూడా ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. ఈసారికి ఖైదీ రిటర్న్ మరింత మాస్‌గా, ఎమోషనల్‌గా ఉండబోతోంది' అని చెప్పుకొచ్చాడు లోకేష్ కనగరాజ్. 'ఖైదీ' మూవీలో కార్తి పోషించిన ఢిల్లీ పాత్రని ప్రేక్షకులు అంత త్వరగా మరిచిపోరు. అతడి యాక్టింగ్, యాక్షన్ సీక్వెన్స్, బీజీఎం నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయి. తమిళంలోనే కాదు తెలుగులోనూ ఈ చిత్రం హిట్ అయింది. ఇప్పుడు 'ఖైదీ 2'పై లోకేష్ చేసిన కామెంట్స్ ఆ మూవీపై అప్పుడు హైప్ క్రియేట్ చేస్తోంది

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,